నకిలీ వైద్యుడిపై కేసు

బంజారాహిల్స్, జనవరి 25 : నకిలీ వైద్యుడిపై జూబ్లీ హిల్స్ పోలీసులు కేసు నమోదు చేశారు. వివరాల్లోకి వెళితే.. యూసుఫ్‌గూడ సమీపంలోని వెంకటగిరిలో ఫస్ట్ ఎయిడ్ సురక్షా క్లినిక్ పేరుతో కె.మహేశ్ క్లినిక్ నడిపిస్తున్నాడు. ఇటీవల తెలంగాణ స్టేట్ మెడికల్ కౌన్సిల్‌కు చెందిన విజిలెన్స్ విభాగం అధికారుల తనిఖీల్లో ఫస్ట్ ఎయిడ్ సురక్షా క్లినిక్‌లో సోదాలు నిర్వహించారు. క్లినిక్ బయట డా.కె.మహేశ్ అని ఉండడంతో లోనికి వెళ్లి అతడి సర్టిఫికెట్లు పరిశీలించగా కమ్యూనిటీ పారామెడిక్స్ వెల్ఫేర్ అసోసియేషన్(సీపీడబ్ల్యూఏ) జారీ చేసిన సర్టిఫికెట్ మాత్రమే కనిపించింది. నేషనల్ మెడికల్ కౌన్సిల్ ఆదేశాలను తుంగలో తొక్కుతూ ఇష్టారాజ్యంగా మందులు రాస్తూ ప్రజల ఆరోగ్యంతో చెలగాటం ఆడుతున్నట్లు తేలింది. దీంతో నిందితుడు మహేశ్‌పై చర్యలు తీసుకోవాలంటూ తెలంగాణ స్టేట్ మెడికల్ కౌన్సిల్ రిజిస్ట్రార్ డా.సీహెచ్.హనుమంతరావు జూబ్లీహిల్స్ పోలీసులకు ఫిర్యాదు చేశాడు. ఈ మేరకు పోలీసులు నిందితుడు మహేశ్‌పై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

అద్దె చెల్లించడం లేదని ఈఎస్ఐ డిస్పెన్సరీకి తాళం

డాక్టర్, సిబ్బందిని బయటికి పంపించిన భవన యజమాని

మేడ్చల్, జనవరి 25 : మేడ్చల్ పట్టణంలోని ఈఎస్ఐ డిస్పెన్సరీకి మళ్లీ తాళం పడింది. అద్దె చెల్లించడం లేదని భవన యజమాని డాక్టర్, సిబ్బందిని బయటికి పంపించి తాళం వేశాడు. మేడ్చల్ పట్టణంలోని వినాయక్‌నగర్ 2లోని అద్దె భవనంలో డిస్పెన్సరీ కొనసాగుతుంది. 2022 సెప్టెంబర్, డిసెంబర్ నెలలకు సంబంధించి అద్దె రాలేదని భవన యజమాని గత ఏడాది నవంబర్ 22వ తేదీన డిస్పెన్సరీకి తాళం వేసిన విషయం తెల్సిందే. డిసెంబరు 11 వరకు తాళం తీయకపోవడంతో పలువురు రోగులు ఆందోళన వ్యక్తం చేశారు. దీంతో సీఐ, పలువురు నాయకులు జోక్యం చేసుకొని, డిస్పెన్సరీ యజమానికి నచ్చచెప్పి తెరిపించారు. ఆ సమయంలో శాఖ పరంగా నెల రోజుల్లో సమస్య పరిష్కారానికి చర్యలు తీసుకుంటామని లిఖితపూర్వకంగా హామీ కూడా ఇచ్చింది. అయితే ఆ రెండు నెలలకు సంబంధించిన అద్దె రాలేదని తిరిగి ఈ నెల 5వ తేదీన తాళం వేశాడు. దీంతో రోగులు, సిబ్బంది ఇబ్బందులకు గురవుతున్నారు.

నడుస్తున్న కారులో మంటలు

ఖైరతాబాద్, జనవరి 25 : నడుస్తున్న కారులో మంటల చెలరేగాయి. డ్రైవర్ అప్రమత్తంగా వ్యవహరించి బయటకు రావడంతో ప్రాణాపాయం తప్పింది. సైఫాబాద్ ట్రాఫిక్ ఎస్సై వినయ్ తెలిపిన వివరాల ప్రకారం... రాష్ట్ర సచివాలయంలో జీపీడీ విభాగంలో పనిచేస్తున్న రవీందర్ గురువారం సాయంత్రం విధులు ముగించుకొని స్విఫ్ట్ కారులో ఇంటికి మరో ఉద్యోగితో కలిసి వెళ్తున్నారు. తెలుగుతల్లి ఫ్లై ఓవర్ వద్దకు చేరుకోగానే కారులో ఒక్కసారిగా పొగలు వచ్చాయి. దీంతో అప్రమత్తమై కారును నిలిపివేసి కిందకు దిగి దూరంగా పరిగెత్తారు. కారులో ఒక్కసారిగా మంటల చెలరేగి దగ్ధమైంది. ఈ మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

రెండు గంటల్లో.. ఢిల్లీకి రావాలి

రిటైర్డు ఉద్యోగులకు హడల్

ఢిల్లీ సీబీఐ అఫీసర్స్ పేరుతో ఫోన్ కాల్స్

కొరియర్‌లో డ్రగ్స్, మనీలాండరింగ్ చేస్తున్నారంటూ బెదిరింపులు

కేసు నమోదైంది.. అరెస్ట్ చేసి తీసుకువెళ్తామని హెచ్చరిక

సహాయం చేస్తామంటూ నమ్మించి.. వివరాలు సేకరించి

బ్యాంకు ఖాతాల తనిఖీ పేరుతో ఉన్నకాడికి లూటీ

రిటైర్డ్ సైంటిస్ట్ వద్ద రూ. 1.09 కోట్లు, వృద్ధుడి నుంచి రూ. 58లక్షలు కాజేసిన సైబర్ నేరగాళ్లు

ఆలస్యంగా పోలీసులను ఆశ్రయించిన బాధితులు

సిటీబ్యూరో, జనవరి 25 (నమస్తే తెలంగాణ) : మేం సీబీఐ అఫీసర్స్ మాట్లాడుతున్నాం.. రెండు గంటల్లో ఢిల్లీకి రావాలి.. మీపై ఇక్కడ కేసు నమోదైంది.. మీరు రాకుంటే అరెస్ట్ చేసి తీసుకురావాల్సి వస్తుంది.. మీపై డ్రగ్ స్మగ్లింగ్ కేసు నమోదైంది. మీ ఫోన్ నంబర్ దీనిపై రాసి ఉండడంతో మీకు ఫోన్ చేస్తున్నాం.. మీకు అనుమానం ఉంటే.. స్కైప్.. వాట్సాప్‌లో వీడియో కాల్స్‌లో ప్రాథమిక విచారణ చేస్తాం.. మేము అడిగే అన్ని ప్రశ్నలకు సమాధానాలు చెప్పాలి.. మీ బ్యాంకు ఖాతాలు స్తంభింప చేస్తున్నాం. అంటూ సైబర్ నేరగాళ్లు అమాయకులపై విరుచుకుపడుతూ కోట్ల రూపాయలు దోచేస్తున్నారు. ఫెడెక్స్ కొరియర్ ద్వారా మీ పేరుతో డ్రగ్ విదేశాలకు వెళ్తుందని, విదేశాల నుంచి మీ చిరునామాకు వస్తుందంటూ ముందుగా కస్టమ్స్ అధికారులుగా ఫోన్ చేసి, అదే ముఠాలోని సభ్యులు సీబీఐ అఫీసర్, సైబర్ క్రైమ్ పోలీసుగా మాట్లాడుతూ రిటైర్డు ఉద్యోగులను లక్ష్యంగా చేసుకొని హడలెత్తిస్తున్నారు. హైదరాబాద్, రాచకొండ కమిషనరేట్ సైబర్‌క్రైమ్ ఠాణాలో నమోదైన రెండు ప్రధాన కేసుల వివరాలు ఇలా ఉన్నాయి..

డీఆర్‌డీఎల్ రిటైర్ట్ సైంటిస్ట్‌కు రూ.1.09 కోట్లు బురిడీ

జిల్లెలగూడకు చెందిన రిటైర్డు డీఆర్‌డీఎల్ సైంటిస్ట్‌కు ఫెడెక్స్ కొరియర్ నుంచి రిషి వర్మను మాట్లాడుతున్నానంటూ ఈ నెల 20వ తేదీన ఫోన్ వచ్చింది. ముంబాయి నుంచి ఇరాన్‌కు ఒక పార్సిల్ వెళ్తుంది. ఇందులో కొన్ని నిషేధిత వస్తువులున్నట్లు గుర్తించాం. ఈ కాల్‌ను ముంబాయి సైబర్‌క్రైమ్ డిపార్టుమెంట్‌కు బదిలీ చేస్తున్నామని చెప్పారు. అక్కడి నుంచి తాము ముంబాయి సైబర్‌క్రైమ్ పోలీసులమమ మాట్లాడుతున్నాం. కొన్ని మనీ లాండరింగ్ వ్యవహారాలు నడుస్తున్నాయి. అందులో మీ ఫోన్ నంబర్, ఆధార్ కార్డు ఉంది. పార్సిల్‌తో పాటు ఇవన్నీ ఉండడంతో మీపై అనుమానాలున్నాయి. మీ పేరు లిస్ట్‌లో నుంచి తీసేయాలంటే స్కైప్‌లో మీకు ఫోన్ చేసి మీ వాంగ్మూలం రికార్డు చేస్తామన్నారు. ఈ మేరకు స్కైప్‌లో కాల్ కనెక్ట్ అయి, సీబీఐ, ఆర్‌బీఐ అధికారులమంటూ ఐడీ కార్డులు చూపించారు. వాటిని చూసిన బాధితుడు నిజమైన అధికారులని నమ్మాడు. స్కైప్‌లో వివిధ విషయాలు మాట్లాడుతూ మీ బ్యాంకు ఖాతాలు తనిఖీ చేయాలి, వెంటనే వివరాలు చెప్పండంటూ కోరారు. బాధితుడు బ్యాంకు ఖాతా వివరాలు ఇవ్వడంతో అందులో ఉన్న ఫిక్స్‌డ్ డిపాజిట్ రద్దు చేసి సేవింగ్ ఖాతాలోకి బదిలీ చేశారు. ఆ తరువాత రూ.1.09 కోట్లు నాలుగు దఫ దఫాలుగా వివిధ బ్యాంకు ఖాతాల్లోకి బదిలీ చేసుకున్నారు. ఇదంతా స్కైప్‌లో బాధితుడిని విచారణ పేరుతో మాటల్లో పెట్టి బ్యాంకు ఖాతాలు తనిఖీ పేరుతో లూటీ చేయడంతో బాధితుడు రాచకొండ సైబర్‌క్రైమ్ పోలీసులకులో ఫిర్యాదు చేశాడు. ఈ మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేపట్టారు.

150 గ్రాముల డ్రగ్ ఉందంటూ..!

న్యూ మలక్‌పేట్‌కు చెందిన 65 ఏండ్ల వృద్ధుడికి ఈ నెల 5వ తేదీన ఫోన్ వచ్చింది. ఒక యువతి మాట్లాడుతూ కస్టమ్స్ నుంచి మాట్లాడుతున్నాం.. ఎమర్జెన్సీ కాల్ మీరు 9 నొక్కితే సంబంధిత అధికారి మీతో మాట్లాడుతాడంటూ తెలిపింది. ఆయన 9 నంబర్ నొక్కడంతో ఒక వ్యక్తి మాట్లాడుతూ మీ పేరుతో పార్సిల్ వచ్చింది. అందులో పాస్ పోర్టు, ఏటీఎం కార్డులతో పాటు 150 గ్రాముల డ్రగ్ ఉందంటూ సూచించాడు. బాధితుడు నేను ఎవరికి ఎలాంటి పార్సిల్ చేయలేదంటూ వాదించాడు. అయితే పార్సిల్‌పై మీ ఫోన్ నంబర్ ఉంది. మీకు సహాయం చేసేందుకు ఢిల్లీ పోలీసులు సిద్ధంగా ఉన్నారు. వాళ్లకు ఫోన్ కలుపుతానంటూ ఇతరులతో మాట్లాడించాడు. తాము ఢిల్లీ పోసులులమని మీరు ఇక్కడకు వస్తే మేం సహాయం చేస్తామంటూ నమ్మించారు. తన ఆరోగ్యం బాగోలేదని రాలేనంటూ బాధితుడు తెలిపాడు. మీరు రాలేకపోతే వాట్సాప్‌లో వివరాలు తీసుకుంటామంటూ నమ్మించారు. బాధితుడి ఆధార్‌కార్డు, పాన్‌కార్డు అడిగి తీసుకున్నారు. వాట్సాప్‌లో మాట్లాడుతూ మీరు మనీ లాండరింగ్‌కు పాల్పడుతున్నారని తెలిపారు. మీ బ్యాంకు ఖాతాలలో భారీ ఎత్తున లావాదేవీలు జరిగినట్లు గుర్తించామని, మీపై అరెస్ట్ వారెంట్ జారీ చేస్తున్నామంటూ బెదిరించారు. ఆ తరువాత కోర్టు అఫీసర్ మాట్లాతాడంటూ కోర్టుకు ఫోన్ కనెక్ట్ చేశారు. ఈ రోజు టైమ్ అయిపోయింది రేపు కోర్టులో ప్రొసిడింగ్స్ ఉంటాయంటూ మరో వ్యక్తి మాట్లాడాడు. ఫోన్‌లో మాట్లాడుతూ ఉండాలి, ఎవరికి చెప్పకూడదంటూ ఐడీబీఐ, ఎస్‌బీఐ, హెచ్‌డీఎఫ్‌సీ బ్యాంకుల వద్దకు పంపించారు. వెంటనే ఫలాన ఖాతాలోకి డబ్బు పంపించాలంటూ డిమాండ్ చేశారు. మీ ఫోన్ పోలీస్ మానిటరింగ్‌లో ఉంటుదంటూ బెదిరించి రూ.58.12 లక్షలు కాజేశారు. ఆ తరువాత బెయిల్‌కు, సెక్యూరిటీ డిపాజిట్ అంటూ రూ.34 లక్షలు డిమాండ్ చేశారు. తన వద్ద డబ్బు లేదని తెలిసిన వారి వద్ద అడిగి తీసుకోవాలంటూ బతిమాలాడు. బంగారాన్ని తాకట్టుపెట్టాడు, కారును అమ్మేసేందుకు ప్రయత్నిస్తూ, తనకు డబ్బులు అర్జెంట్ అవసరమని తన మేనల్లుడిని అడిగాడు. అంత అర్జెంట్ ఎందుకంటూ అడగడంతో పోలీసులు ఇలా తనను వెంటాడుతున్నారంటూ చెప్పాడు. ఇదంతా మోసమని మీరు వెంటనే పోలీసులకు ఫిర్యాదు చేయడంటూ బాధితుడికి సూచించడంతో హైదరాబాద్ సైబర్‌క్రైమ్ పోలీసులకు ఫిర్యాదు చేశాడు. ఈ మేరకు పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు.

నమ్మించి.. కుచ్చుటోపీ

రూ.35 లక్షలు బదిలీ చేసుకున్న కేటుగాడు

వెంగళరావునగర్, జనవరి 25: రిటైర్డ్ ప్రభుత్వ ఉద్యోగిని వద్ద నమ్మకంగా ఉన్న ఓ యువకుడు రూ.35 లక్షలు కాజేసిన సంఘటన మధురానగర్ పోలీస్ స్టేషన్ పరిధిలో చోటు చేసుకున్నది. పోలీసుల కథనం ప్రకారం.. రహ్మత్‌నగర్‌లో నివాసముండే రిటైర్డ్ ప్రభుత్వ ఉద్యోగిని కె.రాజేశ్వరి (68) భర్త జశ్వంత్ సింగ్ ఇంటి సమీపంలో కోనేరు విక్రమాధిత్య అలియాస్ సందీప్ కూరె (30) నివాసముండేవాడు. తరచుగా జశ్వంత్ సింగ్ ఇంటికి వస్తూ వారి కుటుంబంతో సన్నిహితంగా మారాడు. ఇటీవల అత్యవసరంగా రూ.10 లక్షలు అవసరం ఉన్నదని జశ్వంత్ సింగ్ నుంచి అప్పుగా తీసుకున్నాడు. కాగా రెండేళ్ల కిందట కరోనా బారిన పడిన జశ్వంత్ సింగ్ మృతి చెందారు. ఆ తర్వాత కూడా రాజేశ్వరి ఇంటికి విక్రమాధిత్య వస్తూ వారికి చిన్న చిన్న పనులు చేసిపెట్టేవాడు. రాజేశ్వరికి చెందిన ఆన్‌లైన్ బ్యాంకు అకౌంట్ వివరాలను తెలుసుకున్న విక్రమాధిత్య పలు దఫాలుగా రూ.35,52,059 అతడి అకౌంట్‌లోకి చేసుకున్నాడు. ఈ విషయం తెలుసుకున్న రాజేశ్వరి నిలదీయగా విక్రమాధిత్య రావడం మానేశాడు. దీంతో బాధితురాలు మధురానగర్ పోలీలుకు ఫిర్యాదు చేసింది. ఈ మేరకు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు.

కూలీగా నటిస్తూ.. బైకులతో పరార్

ఏపీ జైలునుంచి వచ్చి.. హైదరాబాద్‌లో చోరీలు

ఏడాదిలో 20 ద్విచక్రవాహనాలు అపహరణ

పాత నేరస్తుడి అరెస్టు.. రూ.16 లక్షల విలువైన ద్విచక్ర వాహనాలు స్వాధీనం

మన్సూరాబాద్, జనవరి 25 : మెట్రో స్టేషన్లలో పార్కింగ్ చేసిన ద్విచక్ర వాహనాలను అపహరిస్తున్న పాత నేరస్తుడిని ఎల్బీనగర్ పోలీసులు అరెస్ట్ చేశారు. నిందితుడి నుంచి రూ.16 లక్షల విలువైన 20 ద్విచక్ర వాహనాలను స్వాధీనం చేసుకున్నారు. ఎల్బీనగర్ పోలీస్టేషన్‌లో గురువారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో డీసీపీ ప్రవీణ్‌కుమార్ వివరాలను వెల్లడించారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం ఒంగోలు జిల్లా, కొండపి మండలం, కొయ్యవారిపాలెంకు చెందిన పలెపోగు సిద్దయ్య (44) కూలీ పనులు చేస్తూ కుత్బుల్లాపూర్ సర్కిల్ సుభాష్‌నగర్‌లో నివాసముంటున్నాడు. అయితే జల్సాలకు అలవాటు పడిన సిద్దయ్య పార్కింగ్ చేసిన ద్విచక్ర వాహనాలను అపహరించడం అలవాటుగా మార్చుకున్నాడు. ఇదిలా ఉండగా.. ఒంగోలు జిల్లా, మర్రిపుడి పీఎస్, కొండపి పీఎస్, కావలి పీఎస్, ఒంగోలు పీఎస్, సింగరాయకొండ పీఎస్, పొదిలి పీఎస్, టంగుటూరు పీఎస్, ఒంగోలు పీఎస్ పరిధిల్లో 15 బైకులను అపహరించిన కేసుల్లో 2020వ సంవత్సరంలో జైలుకు వెళ్లి వచ్చాడు. జైలు నుంచి వచ్చిన అనంతరం ఆంధ్రప్రదేశ్‌లో అతడిపై నిఘా ఉండటంతో హైదరాబాద్‌కు మకాం మార్చాడు. కూలీ పని చేస్తున్నట్లు నటిస్తూ మెట్రో స్టేషన్లలో పార్కు చేసిన బైకులను అపహరించడం మొదలు పెట్టాడు. పాత బైకుల తాళాలు అవలీలగా తీయవచ్చునని గ్రహించి.. ఎక్కువగా పాత బైకులను దొంగిలించడం ఆరంభించాడు. ఎల్బీనగర్ రింగ్‌రోడ్డు, ఎల్బీనగర్ మెట్రో స్టేషన్ ప్రాంతంలో 2023వ సంవత్సరంలో ఐదు బైకులను అపహరించాడు. బాధితుల ఫిర్యాదు మేరకు ఎల్బీనగర్ పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు. ఎల్బీనగర్ మెట్రో స్టేషన్ వద్ద గురువారం ఉదయం పార్కు చేసిన బైకును దొంగతనం చేసేందుకు ప్రయత్నిస్తుండగా స్పెషల్ టీమ్ పోలీసులు సిద్దయ్యను అదుపులోకి తీసుకొని విచారించగా ఎల్బీనగర్ పీఎస్ పరిధిలో 5 బైకులు, ఉప్పల్ పీఎస్ పరిధిలో 5 బైకులు, కూకట్‌పల్లి పీఎస్ పరిధిలో 3 బైకులు, మియాపూర్ పీఎస్ పరిధిలో 2 బైకులు, కేపీహెచ్‌బీ పీఎస్ పరిధిలో 1 బైకు, గుంటూరు పీఎస్ పరిధిలో 1 బైకును అపహరించినట్లు ఒప్పుకున్నాడు. మరో 3 బైకుల వివరాలు తెలియాల్సి ఉంది. పోలీసులు నిందితుడిని అరెస్టు చేసి రిమాండ్‌కు తరలించారు. ఈ సమావేశంలో ఎల్బీనగర్ ఏసీపీ జానకిరెడ్డి, ఎల్బీనగర్ సీఐ అంజిరెడ్డి, డీఐ వీరస్వామి, డీఎస్ఐ నరేందర్ పాల్గొన్నారు.

నిందితుడి నుంచి స్వాధీనం చేసుకున్న బైకులు

పార్ట్‌టైమ్ జాబ్ పేరుతో మోసాలు

నగరానికి చెందిన ఇద్దరు బ్యాంకు ఖాతాదారులు అరెస్ట్

సిటీబ్యూరో, జనవరి 25 (నమస్తే తెలంగాణ) : పార్ట్‌టైమ్ ఉద్యోగం పేరుతో అమాయకులను మోసం చేస్తున్న సైబర్ నేరగాళ్లకు బ్యాంకు ఖాతాలు అందిస్తున్న ఇద్దరు హైదరాబాద్‌కు చెందిన సైబర్ చీటర్స్‌ను అరెస్ట్ చేశారు. జాయింట్ సీపీ ఏవీ రంగనాథ్ కథనం ప్రకారం.. బోయిన్‌పల్లికి చెందిన బాధితుడికి సైబర్ నేరగాళ్లు వాట్సాప్, టెలిగ్రామ్‌లలో సంప్రదించి పార్ట్‌టైమ్ జాబ్ పేరుతో రూ.7.15 లక్షలు మోసం చేశారు. దీనిపై బాధితుడు ఇచ్చిన ఫిర్యాదుతో కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు. బాధితుడు వేసిన బ్యాంకు ఖాతాలను ఆరాతీయగా హైదరాబాద్ బేగంపేట్‌కు చెందిన గుడ్డినిగారి వెంకటేశ్, సఫిల్‌గూడకు చెందిన మొల్గురి విజయ్ పేరుతో ఉన్నట్లు గుర్తించారు. ఈ మేరకు నిందితులిద్దరిని ఇన్స్పెక్టర్ ఎస్.నరేశ్ బృందం అరెస్ట్ చేసింది. ఇలా దేశ వ్యాప్తంగా 104 కేసులకు సంబంధించి రూ.3 కోట్ల వరకు మోసం జరిగినట్లు పోలీసులు గుర్తించారు. ఇందులో 13 కేసులు తెలంగాణకు చెందినవని పోలీసులు వెల్లడించారు.

ఓషియన్ పార్కు భూమికి ఎసరు

నకిలీ పత్రాలతో విక్రయించేందుకు యత్నించిన ముగ్గురు అరెస్టు

మణికొండ, జనవరి 25 : నకిలీ పత్రాలను సృష్టించి గండిపేటలోని ఓషియన్ పార్కు భూమిని విక్రయించేందుకు యత్నిస్తున్న ముగ్గురు వ్యక్తులను నార్సింగి పోలీసులు గురువారం అరెస్టు చేసి రిమాండ్‌కు తరలించారు. ఏసీపీ లక్ష్మీనారాయణ తెలిపిన వివరాల ప్రకారం.. గండిపేట మండల పరిధిలోని ఓషియన్ పార్కు భూమి విక్రయానికి ఉందంటూ నకిలీ పత్రాలను మార్కెట్‌లో సర్క్యులేట్ చేస్తూ తప్పించుకు తిరుగుతున్న ముగ్గురు వ్యక్తులను గురువారం నార్సింగి పోలీసులు అరెస్టుచేశారు. ఆశ్రయ రిసార్ట్ పేరిట ఉన్న ఓషియన్ పార్కు భూమి శ్రీనివాస్ గుప్త పేరు ఉండగా 2022లో ఆయన డైరెక్టర్‌గా వైదొలిగారు. అదే అదనుగా భావించిన మరో శ్రీనివాస్ అలియాస్ శ్రీనివాస్ గుప్తా అనే వ్యక్తి తమ నాలుగు ఎకరాల భూమి అమ్మకానికి ఉందంటూ మార్కెట్‌లో పెట్టారు. విషయం తెలుసుకున్న యాజమాన్యం ఆరుమాసాల క్రితం పోలీసులకు ఫిర్యాదు చేసింది. దీంతో కేసు నమోదు చేసుకున్న పోలీసులు అతన్ని అప్పట్లో అరెస్టుచేసి రిమాండ్‌కు తరలించారు. ఇదిలావుండగా శివప్రకాశ్ రెడ్డి, నారెడ్డి ప్రభాకర్‌రెడ్డి, చంద్ర అలియాస్ శ్రీనివాస్ గుప్తలు నకిలీ పత్రాలతో పట్టా భూములను తమ పేర్లమీద మార్చుకునేందుకు డైరెక్టర్‌గా వైదొలగిన శ్రీనివాస్‌గుప్త ఆధార్‌కార్డులతో మీసేవ ద్వారా వన్‌బీ, పాసుబుక్కులను తీసుకుని విక్రయించేందుకు యత్నిస్తుండగా పోలీసులు అరెస్టు చేశారు. గతకొన్నాళ్లుగా వీరంతా తప్పించుకు తిరుగుతున్నారని క్రైం బృందాలు ప్రత్యేక చొరవతో పట్టుకున్నామని ఏసీపీ వెల్లడించారు.

డిజిటల్ సర్వీసు పేరుతో మోసం

నిర్వాహకుల అరెస్టు.. సొత్తు సీజ్

ఖైరతాబాద్, జనవరి 25 : డిజిటల్ సర్వీసుల పేరుతో పలువురిని మోసగించిన సంస్థ యజమానితో పాటు డైరెక్టర్లను పంజాగుట్ట పోలీసులు అరెస్టు చేశారు. పోలీసుల వివరాల ప్రకారం... జగద్గిరిగుట్టకు చెందిన సీహెచ్ చంద్ర శేఖర్ డిజిటల్ సర్వీస్ ప్లాట్‌ఫాం కోసం పలు వెబ్‌సైట్లను బ్రౌజింగ్ చేస్తున్నారు. అంతలోనే ఐజీఎస్ డిజిటల్ సెంటర్ లిమిటెడ్ నుంచి కాల్ చేస్తున్నానంటూ ఓ టెలీకాలర్ ఫోన్ చేశాడు. తమ సంస్థ సుమారు 300 రకాల డిజిటల్ సర్వీసులను అందిస్తుందని, ముందస్తుగా రిజిస్ట్రేషన్ చేసుకోవాలని, అందుకు రూ.1800 చెల్లిస్తే ఐడీ తయారు చేస్తామని చెప్పాడు. అతడి సూచనల మేరకు చంద్రశేఖర్ యూపీఐ ద్వారా డబ్బులు కట్టాడు. ఐడీ తయారైంది.. కానీ కేవైసీ ఎర్రర్ చూపిస్తుంది. అది అప్‌డేట్ కావాలంటే డిస్టిబ్యూషన్ ఐడీ తీసుకోవాలి. అందుకు రూ.4040 చెల్లించాలని కోరగా ఆ మొత్తం కూడా చెల్లించాడు. మళ్లీ ఎర్రర్ వస్తుంది. జోనల్ ఐడీ తీసుకోవాల్సి ఉంటుంది. అందుకు రూ.30వేలు ఫీజు అవుతుందని తెలిపాడు. అతడి మాటలపై చంద్రశేఖర్‌కు అనుమానం కలిగి బేగంపేట వైట్‌హౌజ్ బిల్డింగ్‌లో కంపెనీ ఉన్నట్లు తెలుసుకొని అక్కడికి వెళ్లి ఆరా తీయగా, తమ సంస్థ కేవలం ఐదు సర్వీసులను మాత్రమే ఇస్తుందని చెప్పాడు. దీంతో బాధితుడు పోలీసులు ఆశ్రయించి ఫిర్యాదు చేయగా.. దర్యాప్తు చేపట్టిన పోలీసులు ఐజీఎస్ డిజిటల్ సెంటర్ లిమిటెడ్‌కి జైపూర్‌కు చెందిన ప్రతీక్ చౌబే అనే వ్యక్తి సీఈవో, అతడి భార్య రాధా చతుర్వేది, సోదరుడి భార్య రజని నేవర్ డైరెక్టర్లుగా వ్యవహరిస్తున్నట్లు గుర్తించారు. కొంత కాలంగా సర్వీసుల పేరుతో పలువురిని మోసగించినట్లు తేల్చారు. ఈ మేరకు కంపెనీ సీఈవో ప్రతీక్ చౌబె (36)తో పాటు కంపెనీ ఇన్‌చార్జిలుగా వ్యవహరిస్తున్న శ్రవణ్ లాల్ శర్మ (46), డి.స్వర్ణలత (32)లను అరెస్టు చేశారు.

దొంగిలించిన బైక్ పైనే తిరుగుతూ..

కార్వాన్, జనవరి 25 : తప్పించుకు తిరుగుతున్న ద్విచక్ర వాహనాల దొంగను టప్పాచబుత్రా పోలీసులు అరెస్ట్ చేసి అతడి నుంచి మూడు ద్విచక్ర వాహనాలను స్వాధీనం చేసుకున్నారు. పోలీస్ స్టేషన్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఇన్‌స్పెక్టర్ సీహెచ్ శ్రీనివాస్, ఎస్ఐ నర్సింగ్‌రావు వివరాలు వెల్లడించారు. జిర్రా గంగాబౌలి మసీద్ ప్రాంతానికి చెందిన సయ్యద్ ఇమ్రాన్ ఈ నెల 24న హెచ్‌ఎంకే ఫంక్షన్ హాల్ వద్ద పార్క్ చేసి ఉన్న మహ్మద్ హైదర్‌ఖాన్ ద్విచక్ర వాహనాన్ని తస్కరించి తప్పించుకు తిరుగుతున్నాడు. హైదర్‌ఖాన్ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసిన పోలీసులు అనుమానాస్పద స్థితిలో దొంగిలించిన వాహనంపై తిరుగుతున్న సయ్యద్ ఇమ్రాన్‌ను అదుపులోకి తీసుకుని విచారించగా నేరాన్ని అంగీకరించారు. నిందితుడి వద్ద నుంచి మరో రెండు ద్విచక్రవాహనాలను స్వాధీనం చేసుకున్నారు. ఈ మేరకు అరెస్టు చేసి రిమాండ్‌కు తరలించారు.

రూ.27 కోట్ల విలువైన టర్కీ కరెన్సీ స్వాధీనం

సిటీబ్యూరో, జనవరి 25 (నమస్తే తెలంగాణ) : టర్కీలో రద్దు చేసిన కరెన్సీని నిజమైన కరెన్సీగా నమ్మించి విక్రయించేందుకు ప్రయత్నిస్తున్న ముఠాను ఎల్బీనగర్ ఎస్ఓటీ పోలీసులు అరెస్ట్ చేశారు. రాచకొండ పోలీస్ కమిషనర్ సుధీర్‌బాబు కథనం ప్రకారం.. ఎలూరు జిల్లాకు చెందిన ఓమ్ నాగప్రసాద్ కార్పెంటర్‌గా పనిచేస్తున్నాడు. 8 ఏండ్ల క్రితం టర్కీ కరెన్సీని ఓ వ్యక్తి నుంచి తీసుకుని విక్రయించేందుకు ప్రయత్నించి విఫలమయ్యాడు. గురువారం ఓమ్ నాగ ప్రసాద్, జ్యోతి రవితేజ, తోట వెంకట నాగరాజు, జీవన్ సత్య, మర్కుత తేజలతో కలిసి ఎల్బీనగర్‌లోని చింతల్‌కుంట వద్దకు వచ్చి అమాయకులకు విక్రయించేందుకు ప్రయత్నిస్తుండగా ఎల్బీనగర్ ఎస్ఓటీ డీసీపీ మురళీధర్ నేతృత్వంలోని ఇన్స్పెక్టర్ సుధాకర్ బృందం వారిని అరెస్ట్ చేసింది. బుజ్జి పరారీలో ఉన్నాడు. నిందితుల వద్ద నుంచి 99 టర్కీ కరెన్సీ నోట్లను స్వాధీనం చేసుకున్నారు. వీటి విలువ రూ.27 కోట్లు ఉంటుందని పోలీసులు తెలిపారు.

నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్

కేరళ ప్రఖ్యాత జ్యోతిష్యం

★స్త్రీ, పురుషుల ఎటువంటి గుప్త సమస్యలకైనా కచ్చితంగా 3 రోజులలో పరిష్కారం. ఫోన్ చేసి పరిష్కారం పొందండి. ఫోన్: 9989537775. NT-319218

BORE WELLS

★శ్రీ వెంకటేశ్వర బోర్‌వెల్స్: 4 1/2 - 800 Fts., 6 1/2 - 2000 Fts., రీబోర్ & ఫ్లషింగ్ రీజనబుల్ ప్రైస్. సంప్ర: శ్రీనివాస్‌రెడ్డి, ఫోన్: 9000193999, 90002 93999. NT-313874

WATER PROOFING

★SRINIVAS WATER PROOFING: Specialist in Walls & Slab Crack Filling, Slab Water Tank Leakage, Old & New Bathrooms, Cellar Pressure Grouting. Warranty for 5 years. We also do Plumbing & Painting Works. Ph: 9912802431. NT-319189

★శ్రీ సాయి భవాని వాటర్ ప్రూఫింగ్ ★టెర్రస్, సీలింగ్, సైడ్‌వాల్స్, వాటర్ ట్యాంక్, సంప్, బాత్‌రూమ్స్, ఎటువంటి లీకేజ్ అయినా కెమికల్స్‌వే, 10 సం॥ గ్యారంటీగా చేయబడును. ఫోన్: 9948270898. NT-319236

PACKERS & MOVERS

★Sri Sai Packers & Movers Local and all over India, Resonable Price. Head Office Nacharam: 27176927, Ameerpet: 9866379391, DSNR: 9666993927, KKP: 9949513929, MP: 9848263927, ECIL: 9666983927. NT-319663

GOLD FINANCE

★మీ బంగారం బ్యాంకుల్లోగానీ, మార్వాడీ షాప్స్, ఏ ఇతర ఫైనాన్స్‌లలో ఉన్నా, మా డబ్బుతో విడిపించి మార్కెట్ ధరకు కొనబడును. Ph: 9100329739. NT-319651

HOME TUTIONS

★Class Room and Home Tuitions: 6th to 10th, 11th, 12th Class, Inter, EAMCET, NEET, IIT etc., Welcome Home Tutors. Contact: D.Manohar. 9701004500. NT-313876

OLD AGE HOME

★మీన్స్ వృద్ధుల సేవా సంస్థనందు వృద్ధులకు, బెడ్ పేషెంట్స్‌కు, దీర్ఘవ్యాధులతో ఉన్నవారికి, మానసిక, శారీరక వికలాంగులకు 24 గం॥ వైద్య, భోజనం, వసతి, ECIL, Hyd. సంప్ర: 9949520296, 7981467036, 9700006699. NT-319227

LIC AGENCY

★మీరు LIC ఏజెన్సీ తీసుకొని అనతికాలంలోనే సొంత ఇల్లు★ కారు, మంచి ఆదాయం సంపాదించవచ